---

ఎంతెంత దూరం కోసెడు దూరం నీకు మాకు చాలా చాలా దూరం

అల్లరి చేసే పిల్లల తోటి చేరం చేరం రా స్నేహం చేయం చేయం రా

బడిపంతులకు బాగ నామాలు పెడతారు కోతి చేష్టలు చేస్తూ కోతలే కోస్తారు

ఒళ్ళు కొవ్వి గిల్లికజ్జాలు తెస్తారు గిల్లికజ్జాలు తెస్తారు

చాన్సు చిక్కిందంటే జేబులే కొడతారు బాబోయ్

అల్లరి చేసే పిల్లల తోటి చేరం చేరం రా స్నేహం చేయం చేయం రా

ఎంతెంత దూరం ఎంతెంత దూరం కోసెడు దూరం నీకు మాకు చాలా చాలా దూరం

ఎంత పెద్దలనైన ఎదురించి తిడతారు గోడచాటున చేరి బీడీలు కొడతారు

తినడానికి ఎద్దులు చదువుల్లో మొద్దులు ఊరుకుందామంటే ఊరినే అమ్మేస్తారు బాబోయ్

అల్లరి చేసే పిల్లల తోటి చేరం చేరం రా స్నేహం చేయం చేయం రా

ఎంతెంత దూరం ఎంతెంత దూరం కోసెడు దూరం నీకు మాకు చాలా చాలా దూరం

తల్లీ తండ్రికి తమ దేశానికి చెల్లని కుర్రాళ్ళు పరువుకు చేటే తెస్తారు

చీడపురుగులను పాడుపిల్లలను నయానగాని భయానగాని

దారికి తేవాలి లేదా దూరం చేయాలి మనమే దారికి తేవాలి లేదా దూరం చేయాలి

ఎంతెంత దూరం ఎంతెంత దూరం కోసెడు దూరం నీకు మాకు చాలా చాలా దూరం

అల్లరి చేసే పిల్లల తోటి చేరం చేరం రా స్నేహం చేయం చేయం రా

www.telugulyrics.org